
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 24 డిసెంబర్ 2022
5
తిరుపతి



కొత్త వేవ్ 'బిఎఫ్7'పై భయం వద్దు : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతిలో ఏ వేవ్ వచ్చిన ఎదుర్కొనేందుకు జిల్లా వైద్య యంత్రాంగం సిద్దంగా ఉందని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు యు.శ్రీహరి తెలిపారు. స్థానిక డిఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పడే ఇతర దేశాల్లో కరోనా మళ్లీ విజృంభిస్తుందని, దేశంలోకి ప్రవేశిస్తుందన్నారు. కొత్త వేవ్ బిఎఫ్7పై ప్రజలు భయపడాల్సిన పని లేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని వైద్య బృందాలను, ప్రైమరీ హెల్త్ సెంటర్లను, ఏఎన్ఎంలను అప్రమత్తం చేశామన్నారు. కరోనాను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రకాల మందులు, పరికరాలను సిద్దం చేశామని తెలిపారు. బుధ, గురు, శుక్రవారాల్లో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కరోనా పరీక్షలు నిర్వహించామని, ఎక్కడ పాజిటివ్ కేసులు లేవన్నారు. ప్రజలు కరోనా నిబంధనలు పాటించాలని, మాస్క్ వినియోగం, శానిటైజర్ వాడకం, సామాజిక దూరం పాటించాలని సూచించారు.

పరిహారం పెంచేవరకూ పోరాటం

ఎకరాకు రూ.20 లక్షలివ్వాల్సిందే
'సాగరమాల' భూబాధితుల గోడు

ప్రజాశక్తి - ఓజిలి

'ప్రభుత్వం చెల్లిస్తామని చెబుతున్న నష్టపరిహారం ఏ మూలకూ సరిపోదు.. మా ప్రాంతంలో ఎకరా 20 లక్షలపైనే పోతోంది.. ఆరేడు లక్షలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటానంటే ఎలా..?.. ఎకరాకు రూ.20 లక్షలు ఇచ్చే వరకూ మా భూములను వదిలేది లేదు' అని సాగరమాల భూబాధితులు వాపోయారు. దశాబ్దాలుగా ఈ పంటలనే నమ్ముకుని బతుకుతున్నామని, అయితే అభివృద్ధి పేరుతో కారుచౌకగా మా పొలాలు లాక్కుంటే మేం ఎలా బతకాలి' అని వారు మండిపడుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం సాగరమాల ప్రాజెక్టు ద్వారా కృష్ణపట్నం ఓడరేవు నుంచి బెంగుళూరు వరకూ ఆరు వరసల జాతీయ రహదారిని ఏర్పాటు చేస్తోంది. గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని నాయుడుపేట, కోట,చిల్లకూరు, ఓజిలి మండలంలోని భూబాధితుల నుంచి ప్రభుత్వం భూసేకరణ ముమ్మరం చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో 43 మంది భూబాధితులు తమ భూములను కోల్పోనున్నారు. ఈ భూముల్లో ఏడాదికి మూడు పంటలు పుష్కలంగా పండుతున్నాయి. నీటి బోర్లు ద్వారా సస్యశ్యామలంగా పండుతున్న భూముల్లో జాతీయ రహదారి రావడం వల్ల సన్నచిన్న కారు రైతులు సాగు భూములను కోల్పోయి తీవ్రంగా నష్టపోయి రోడ్డున పడే పరిస్థితి. తమకు వ్యవసాయ భూమే కీలకమని, పొలం నడిబొడ్డున రహదారి వస్తుండడంతో భూములు ముక్కలుగా మారి సాగుదలకు అనువుగా లేకుండా


మూడు పంటలు పండే సారవంతమైన పొలం

పోతుందన్నది వారి ఆవేదన. ఈ మార్గానికి చెంతనే మామిడి కాల్వ ఉంది. వరదల్లో కాల్వ పొంగి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. ఈ ప్రాంతంలో జాతీయ రహదారి ఏర్పడితే రైతులకు మరింత ప్రమాదం ఉంటుందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఎకరాకు ఏడెనిమిది లక్షలిచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తోందని, ఎకరా 20 లక్షలపైనే తమ ప్రాంతంలో ధర పలుకుతోందన్నది వారు చెబుతున్నారు. 20 లక్షలు ఇచ్చేవరకూ తాము పొలాలను వదులుకోడానికి సిద్ధంగా లేమని, తమ ప్రాణాలు పోయినా సిద్ధమేనని మండిపడుతున్నారు. మామిడికాల్వ వరద నీరు సజావుగా పారేలా చర్యలు చేపడితే రైతులకు కొంతమేర ఉపయోగమని తెలిపారు. రహదారికి ఇరువైపులా సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పరిహారం విషయం తేల్చకుండా రోడ్డు నిర్మాణం చేపడితే అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు.

ఎకరాకు రూ.20 లక్షలివ్వాలి : ఆరణి దిలీప్‌కుమార్‌రెడ్డి, కురుగొండ గ్రామం



సాగరమాల ప్రాజెక్టు ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదారి అభివద్ధికి మా భూములు ఇవ్వడం మాకు ఎటువంటి ఇబ్బంది లేదు. ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారం ఏమాత్రం మాకు సరిపోదు. మేము భూములు కోల్పోతున్నాం. ప్రభుత్వం ఇచ్చే నగదుతో ఇతర ప్రాంతాల్లో భూములు కొనలేని పరిస్థితిలో ఉన్నాయి. భూబాధితులకు గిట్టుబాటు అయ్యే విధంగా నష్టపరిహారం చెల్లిస్తే సమస్యలే ఉండవు.

సర్వీసు రహదారి ఏర్పాటు చేయాలి
ఎ.భాస్కర్‌రెడ్డి, కురుగొండ



కష్ణపట్నం ఓడరేవుకు జాతీయ రహదారి ఏర్పాటు చేస్తూనే గ్రామస్తులకు అనువుగా సర్వీస్ రహదారులు ఏర్పాటు చేయాలి. వరదల సమయంలో మామిడి కాల్వ పొంగి రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. రైతులు నష్టపోకుండా మామిడి కాలువ నీరు పారుదల కోసం అడ్డంకులను తొలగించాలి. రైతులు ఆశించిన ధరలకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపడితే జాతీయ రహదారి ఏర్పాటు చేసుకున్నందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

ఉత్సవ విగ్రహాలుగా 'స్థానిక' ప్రజాప్రతినిధులు

సిపిఎం మాజీ ఎంపి పి.మధు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సచివాలయాలను తీసుకొచ్చి 'స్థానిక' ప్రజాప్రతినిధులను జగన్ ప్రభుత్వం ఉత్సవ విగ్రహాలుగా మార్చేసిందని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. తిరుపతి యశోదానగర్‌లోని ఎంబి భవన్‌లో మధు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వపాలన అస్తవ్యస్తంగా తయారయ్యిందన్నారు. ప్రభుత్వ విధానాలే ఇందుకు నిదర్శనమన్నారు. స్థానిక సంస్థలు ఎంపిటిసి, జడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎంఎల్‌ఎలు, మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారన్నారు. ఎలాంటి హక్కులూ లేకుండా జగన్ ఆ పదవులను నిర్వీర్యం చేస్తూ, నిధులను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. సచివాలయాలను తీసుకొచ్చి 'స్థానిక' వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. రిలయన్స్, బైజూస్, అమూల్ కంపెనీలకు ప్రభుత్వ నిధులను ధారాదత్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సహకార రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి గుజరాత్‌కు చెందిన 'అమూల్' సంస్థకు చిత్తూరు డెయిరీని అప్పగించడం సరైంది కాదన్నారు. అమూల్ ద్వారా వచ్చే ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఉపయోగపడదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ మాండ్రూస్ తుపాను ప్రభావంతో 226 కోట్లు నష్టం వాటిల్లిందని అధికారిక లెక్కలే చెబుతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో 500 కోట్లపైనే నష్టం వాటిల్లిందని తమ బృందం అంచనా వేసిందన్నారు. పంట పొలాలు ఇసుక మేటలయ్యాయని, రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. 3వేల మంది చేనేత కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. చేనేత కార్మికులకు 15వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయకపోగా టిటిడిలో రెండేళ్ల పాటు ఆందోళన చేస్తున్న అటవీ కార్మికుల సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. టిటిడిలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు తాము కార్పొరేషన్‌లో చేరితే భవిష్యత్ ఉండదని నెత్తినోరు కొట్టుకుంటున్నా యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, టి.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

'బైజూస్'తో అందుబాటులో సాంకేతిక విద్య : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శ్రీమంతుల పిల్లలు చదువుకొనే విద్యాసంస్థల ప్రమాణాలను ప్రభుత్వ పాఠశాలలలో చదివే పేద పిల్లలకు అందించాలనే ఉద్దేశ్యంతో దేశంలోనే విద్యపై అనేక ప్రయోగాలు చేసిన బైజూస్ వారితో ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని పిల్లలకు ఒక బహుమతిగా అత్యంత విద్యా ప్రమాణాలు కలిగిన ట్యాబ్ లు అందిస్తున్నారని శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీ పండిత జవహర్లాల్ నెహ్రూ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తిరుపతి నియోజకవర్గం లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ ట్యాబ్ లను అందించే కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నగర పాలక మేయర్ శిరీష , కమిషనర్ అనుపమ అంజలి అతిథులుగా పాల్గొన్నారు. తిరుపతి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రపంచ స్థాయి విద్య తో పోటీ పడాలని ఒక వర ప్రసాదంలా ముఖ్యమంత్రి 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాంకేతికతో కూడిన విద్య గల పాఠ్యాంశాల ట్యాబ్ లను అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 1400 కోట్లు ఖర్చు చేసి 4, 56, 832 ట్యాబ్ లను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఈనెల 28 లోపు అందించాలని నిర్ణయించారని అన్నారు. తిరుపతి



నియోజకవర్గానికి సంబంధించి 28 పాఠశాలల్లో చదువుతున్న 1856 మంది 8వ తరగతి విద్యార్థులకు, 148 మంది ఉపాధ్యాయులకు 2004 ట్యాబ్ లను అందించనున్నామని అన్నారు. నగరపాలక కమిషనర్ చిన్న వయసు కల వ్యక్తని, కానీ మా అందరి కన్నా పెద్ద స్థాయి ఐఎఎస్ ఉద్యోగస్తురాలని, ఈ గౌరవం విద్యతోనే సాధ్యమైందని విద్యార్థులు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కార్పొరేటర్లు బసవ గీత, వెంకటేశ్వర్లు , జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, ఎంఈఓ ప్రభాకర్ రాజు, నగరపాలక అడిషనల్ కమిషనర్ సునీత, నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

తూర్పు రోడ్లతో తిరుపతికి మహర్దశ : ఎమ్మెల్యే

నగరాభివద్దికి మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయడం అవసరమని, తిరుపతి నగరానికి ప్రతిపాదిత తూర్పు రోడ్ల అభివద్ధితో తిరుపతి నగరం అభివద్ధి సాదిస్తుందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో చేపడుతున్న మాస్టర్ ప్లాన్ రోడ్ల స్థితిగతులపై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తిరుపతి నగరాభివద్దికి అవసరమైన 14 మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేసే ప్రకియలో అధికారులు ప్రజలతో మమేకమై పనులు పూర్తి చేసేందుకు కషి చేయాలన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన అన్నమయ్య మార్గ్, వై.ఎస్.ఆర్ మార్గ్ మాస్టర్ ప్లాన్ రోడ్లు నగర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వున్నాయన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అభివద్ధికి దూరంగ వున్న కొర్లగుంట ప్రధాన రోడ్డు విస్తరణతో ఆ ప్రాంతం రాకపోకలతో ఎంతో అభివద్ధి చెందుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు అమలు అవుతున్న ప్రాంతాల్లోని స్థలాలు ఇచ్చిన వారికి త్వరగా టిడిఆర్ బాండ్లను అందించేందుకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనుకున్న సమయంలోనే మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేసి తిరుపతి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి స్పష్టం చేసారు.



కార్మికులకు బకాయిలు చెల్లించాలి

ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ నిరసనదీక్షలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఆర్టీసీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తిరుపతి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలను ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పరుశురాం, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగ, కార్మికులకు ఆర్‌టిసి బకాయిలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఓటి బకాయిలు, అలవెన్సెలు వెంటనే ఇవ్వాలని, గతంలోలా ఆర్‌టిసి వైద్యాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసికి కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, విద్యుత్ బస్సులను ఆర్‌టిసికే కేటాయించాలని డిమాండు చేశారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులను, ఆన్ కాల్ డ్రైవర్లను రెగ్యులర్ చేయాలని, ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రమోషన్ సాకుతో 2096 మందికి నిలిపేసిన పిఆర్‌సి ఫిక్సేషన్ అమలు చేయాలన్నారు. తిరుపతిలో నూతన ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. 55 సంవత్సరాలు దాటిన డ్రైవర్లకు ఘాట్‌రోడ్డు నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. వెహికల్ కండీషన్ మెరుగు పరిచి, స్పేర్‌పార్ట్స్ అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అప్పీల్సు, ట్రాన్స్‌ఫర్స్, సీనియారిటీ, మెడికల్ గైడ్‌లైన్ విడుదల చేయాలని కోరారు. సింగల్ క్రూ డ్యూటీలను రద్దు చేయాలని, స్క్వాడ్‌లో పని చేసే సిబ్బందికి 5 రోజుల పని విధానం రద్దు చేసి డివో, ఎన్‌వో, స్టాఫ్ డ్యూటీలు అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డి.మల్లికార్జున, కార్యదర్శి శివకుమార్, సుధాకర్, పి.మునిరత్నం, రమణయ్య, శ్రీనివాసులు, రవికుమార్, ఆర్.కృష్ణయ్య, ఎస్ఆర్ చంద్ర, శ్రీధర్, ఎస్‌వికె.రెడ్డి, సి.నాగరాజు, ఎన్ఎస్.మణ్యం, సుబ్బయ్య పాల్గొన్నారు.

పోక్సో కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

పోక్సో కేసులో ముద్దాయి బాలాజీకి జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు ఇచ్చారు. వివరాలిలా ఉన్నాయి. గంగవరం మండలం మారేడుపల్లి గ్రామ నివాసి ఎస్.మురళి కుమారుడు ఎస్.బాలాజీ (20) 2014లో అదే గ్రామానికి చెందిన బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. గంగవరం సిఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్‌కు పంపారు. స్పెషల్ కోర్టు ఫర్ పోక్సో చార్జిషీట్ దాఖలు చేసింది. విచారణ అనంతరం జీవితఖైదు, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. ముద్దాయికి శిక్ష పడేందుకు కృషి చేసిన పలమనేరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోకకుమార్‌ను, గంగవరం ఎస్ఐ పివి సుధాకర్‌రెడ్డి, ఎఎస్ఐ కె.మనోహర్‌లను డిఎస్‌పి ఎన్.సుధాకర్‌రెడ్డి అభినందించారు.


ముద్దాయి బాలాజీ

తిరుపతి, శ్రీకాళహస్తిలో రోప్‌వే ఏర్పాటుకు వినతి

నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్‌ను కోరిన ఎంపి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పర్వతమాల కార్యక్రమం ద్వారా శ్రీకాళహస్తిలో రోప్ వే ఏర్పాటు చేయాలని నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రకాష్ గౌర్‌ని తిరుపతి ఎంపీ గురుమూర్తి కలిసి విన్నవించారు. శుక్రవారం ఢిల్లీలోని కార్యాలయంలో ఎంపి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని 26 సంభావ్య ప్రదేశాలను ఎపిటిడిసి గుర్తించి, అభివృద్ధి చేయాలని ప్రతిపాదించిందని తెలిపారు. శ్రీకాళహస్తిలో జాతీయ రోప్వే కార్యక్రమం 'పర్వతమాల' కింద కొండ ప్రాంతాలలో పట్టణ రద్దీని తగ్గించడానికి అందుబాటులో ఉన్న ప్రాంతాలను అనుసంధానించాలని కోరారు. అలాగే తిరుపతి రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్, బస్టాండ్ నుండి కపిల తీర్థం, కపిల తీర్థం నుండి జూ పార్క్ వరకు రోప్ వే కి అనుకూలంగా ఉటుందని మ్యాప్ చూపిస్తూ వారికి వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి పట్టణంలో కూడా ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు రోప్ వే ఉపయోగపడుతుందని తెలియజేసారు. తిరుపతిలో, శ్రీకాళహస్తి లో రోప్ వే ఏర్పాటుపై ఆ సంస్థ సీఈఓ ఆసక్తి కనబరిచారని ఎంపీ



గురుమూర్తి తెలియజేసారు.

తిరుపతిలో నైలిట్ నెలకొల్పాలి

తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి శుక్రవారం ఢిల్లీలో ఎన్ఐఇఎల్ఐటి (నైలిట్) డైరెక్టర్ జనరల్ మదన్ మోహన్ త్రిపాఠితో భేటీ అయ్యారు. తిరుపతిలో నైలిట్ నెలకొల్పేందుకు స్థల సేకరణ, అధ్యయనానికి ప్రతినిధులను పంపినందుకు ధన్యవాదములు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శ్రీవారి పుష్ప ప్రసాదంతో తాయారు చేసిన మెమెంటోను అందజేశారు. తిరుపతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి) కేంద్రాన్ని స్థాపించే ప్రక్రియను వేగవంతం చేసి వీలైనంత త్వరగా విద్యార్థులకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని కోరారు.

నేడు కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి తిరుపతికి రాక


తిరుపతి టౌన్ : కేంద్ర విద్యుత్తు, పునరుత్పాదక విద్యుత్తు శాఖ మంత్రివర్యులు ఆర్కే సింగ్ తిరుమల తిరుపతిలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం 12:40 కు హైదరాబాద్ నుండి విమానంలో బయలుదేరి 1.55 గంటలకు తిరుపతి చేరుకుని తాజ్ హోటల్ నందు ఏర్పాటు చేసిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సదరన్ రీజియన్ ట్రాన్స్మిషన్ సిస్టం పై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తి చేరుకొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి రాత్రికి తిరుమలలో బస చేయనున్నారని, మరుసటి రోజు ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న అనంతరం మధ్యాహ్నం 2.30 కు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని న్యూఢిల్లీకి వెళతారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : సుగుణమ్మ

తిరుపతి టౌన్ : టిడిపితోనే రాష్ట్రంలో అభివద్ధి సాధ్యమవుతుందని తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పేర్కొన్నారు. తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం అ ధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు సమక్షంలో 'ఇదేమి ఖర్మ' కార్యక్రమం జరిగింది. కర్నాల వీధి నుంచి కష్ణాపురం ఠానా వరకు వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ వైసీపీ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని, అప్పుడు ఈ కర్మ వదిలి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సురేంద్ర కుమార్ , పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ , తిరుపతి నగర పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు చినబాబు, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

తిరుమల ఘాట్‌లో చిరుత పిల్ల మృతి

తిరుమల : తిరుమల ఘాట్ రోడ్డులో చిరుతపులి పిల్ల మృతి చెందింది. శుక్రవారం వేకువ జామున 2వ ఘాట్ రోడ్డు లోని వినాయకుడి గుడి వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందినట్టు అధికారులు తెలిపారు. చిరుతపిల్ల మతదేహాన్ని జూపార్క్ కు తరలించి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఖననం చేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.



శృతిమించుతున్న మట్టిమాఫియా

టిప్పర్లను అడ్డుకున్న నెన్నూరు గ్రామస్తులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలో మట్టిమాఫియా ఆగడాలు శృతిమించుతున్నాయని నెన్నూరు గ్రామస్తులు శుక్రవారం టిప్పర్లను అడ్డుకున్నారు. టిప్పర్ ఓ మహిళను ఢీకొనడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. టిప్పర్ ఆపకుండా డ్రైవర్ వెళ్లిపోవడంతో రోడ్డుకు అడ్డంగా రాళ్లు పెట్టి నిరసన తెలిపారు. రెండేళ్లుగా టిప్పర్ల వల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని, పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమార్లు టిప్పర్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నా పోలీసులు వచ్చి గ్రామస్తులకు నచ్చజెబుతున్నారే తప్ప, టిప్పర్లను ఆపలేకపోతున్నారన్నారు. వందల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లు గుట్టలు, కొండలను గుల్ల


నిలిచిపోయిన వాహనాలు

చేస్తున్నాయన్నారు. గ్రామస్తులకు, పోలీసులకు మధ్య మాటామాటాపెరిగి స్వల్ప వాగ్వాదం జరిగింది. ఇకపై టిప్పర్లు రాకుండా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

ఎస్వీబీసీ ట్రస్టుకు రూ. 11 లక్షల విరాళం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీ వేంకటేశ్వర భక్తి చానల్ ట్రస్టుకు మహారాష్ట్ర లోని అమరావతి జిల్లా పరత్వాడ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ అగర్వాల్ శుక్రవారం రూ 11 లక్షల 999 విరాళం అందించారు. తిరుపతిలోని ఎస్వీ బీసీ కార్యాలయంలో దాత దంపతులు తమ ప్రతినిధి రాఘవేంద్రతో కలసి డిడి లను సిఈవో షణ్ముఖ్ కుమార్ కు అందజేశారు.

దేశంలోనే అత్యుత్తమ వైద్యసేవలకై...

శ్రీ బాలాజీ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో దేశంలోనే అత్యుత్తమ చికిత్స అందించే వసతులతో తిరుపతిలో శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ (క్యాన్సర్ ఆసుపత్రి)ని నిర్మిస్తున్నామని, వచ్చే ఏడాది దసరాకు ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో స్విమ్స్‌కు అనుబంధంగా అత్యుత్తమ సదుపాయాలు, చికిత్సలు అందించేలా నిర్మిస్తున్న క్యాన్సర్ ఆసుపత్రి ప్రగతిపై స్విమ్స్‌లో శుక్రవారం ఆయన ప్రముఖ వైద్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని సిఎం కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. పేద పిల్లలు గుండె వ్యాధులతో చనిపోకుండా ఉండాలనే లక్ష్యంతో తిరుపతిలో చిన్న పిల్లల గుండె చికిత్సల ఆసుపత్రి నిర్మించాలని తనను ఆదేశించారన్నారు. శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో ఈ ఆస్పత్రి పేదలకు గొప్ప వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఆలోచన వచ్చిన నాలుగు నెలల్లోనే తమ



వెంటపడి తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలో శ్రీపద్మావతి హృదయాలయం ఏర్పాటు చేయించి ఆయనే ప్రారంభించారన్నారు. ఇప్పటిదాకా వెయ్యి మందికి పైగా పేద పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసి వారికి కొత్త జీవితం ప్రసాదించారని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బర్డులో ఉచితంగా గ్రహణ మొర్రి, కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేసేలా ఏర్పాటు చేశారన్నారు. ఈ ఆపరేషన్ల వేగం పెంచేలా తరుచూ తమకు ఆదేశాలు జారీ చేశారన్నారు. క్యాన్సర్‌తో రాష్ట్రంలో ఏ ఒక్కరూ మరణించరాదనే ఉద్దేశంతో రాష్ట్రంలో తిరుపతి, గుంటూరు- విజయవాడ మధ్య, విశాఖపట్టణంలో క్యాన్సర్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని సిఎం నిర్ణయించారని గుర్తు చేశారు. ఇందుకోసం క్యాన్సర్ చికిత్సల ప్రముఖ వైద్యులు డాక్టరు నోరి దత్తాత్రేయుడును సలహాదారుగా నియమించారన్నారు. శ్రీవారి ఆశీస్సులతో మొదట ఆసుపత్రిని తిరుపతిలో నిర్మించాలని నిర్ణయించామన్నారు. స్విమ్స్ అనుబంధంగా శ్రీబాలాజీ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ఆసుపత్రి భవనాలు, ఇంజనీరింగ్ పనులు, డిజైన్ల ఖరారు లాంటి అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసి దసరాకు ఆసుపత్రి ప్రారంభించేలా వర్క్‌ప్లాన్ చేయాలని టిటిడి జేఈవో సదాభార్గవికి సూచించారు. ఆసుపత్రి భవనాలకు సంబంధించి ఢిల్లీ, చెన్నయ్ నగరాలకు సంబంధించిన కన్సల్టెంట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పద్మశ్రీ డాక్టరు నోరి దత్తాత్రేయుడు, స్విమ్స్ డైరెక్టరు డాక్టరు వెంగమ్మ, కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్‌కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి డాక్టరు హరికృష్ణ, క్యాన్సర్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టరు జయచంద్ర పాల్గొన్నారు.

'రెయిన్‌బో' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-రేణిగుంట :పట్టణంలోని రెయిన్‌బో పాఠశాలలో గణిత దినోత్సవం, రైతు దినోత్సవం, ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులగా నిర్వహిస్తున్నఈ వేడుకల్లో పలువురు విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. గణితంతో విద్యార్థులు నేర్చుకున్న పాఠాలను శుక్రవారం ప్రదర్శించడం ఔరా అనిపించాయి. రకరకాలైన గణిత సిద్ధాంతాలను, సూత్రాలను తయారుచేసి ప్రదర్శనగా ఉంచారు. విద్యార్థుల ప్రదర్శనను ఉపాధ్యాయులు పరిశీలించారు. కరస్పాండెంట్ అతావుల్లా ఖాన్ ప్రతి ఒక్క విద్యార్థి వారు నేర్చుకున్న పాఠాలను వివరించమని అడిగారు. చిన్నారులు అద్భుతంగా వారు నేర్చుకున్న పాఠాలను వివరించారు. దీంతో విద్యార్థులను అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదల ఇప్పటి అలవర్చుకునేలా పిల్లలకి శిక్షణ ఇస్తున్నట్లు కరస్పాండెంట్ అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, మహనీయుల జీవిత విశిష్టాలను విద్యార్థులకు నేర్పిస్తున్నామన్నారు. రెయిన్‌బోలో ఏడు రంగులు లాగా తమ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



ప్రజాశక్తి-గూడూరు రూరల్: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గూడూరు మండలంలోని నెల్లటూరు హైస్కూల్లో శుక్రవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రైతుల వేషధారణలో వ్యవసాయ పరికరాలతో రైతుల దైనందిన జీవితాన్ని తెలిపేలా ప్రదర్శనలు చేపట్టారు. విద్యార్థులు దేశంలో పండే వివిధ రకాల ఆహారపు ధాన్యాలతో వంటలు తయారు చేసి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సుప్రియ, మాధవి, లత, కాంచన, శ్రీనివాసులు రైతుల జీవన విధానాన్ని, వ్యవసాయ ప్రాధాన్యతను గురించి తెలియజేశారు. ఆరుగాలం రైతులు శ్రమిస్తేనే కోట్లాది మంది ప్రజలకు ఆకలి తీరుతుందన్నారు. మిమిక్రీ ఆర్టిస్టులు రాకేష్, మహేష్ పిల్లలను అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషాద్రిరాజు, ఎస్కే బాబు, ఎస్ రమేష్, విజయ, కేశవ, లక్ష్మీదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ఉద్యోగ రంగాల్లో రాణించాలి

ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థులను ప్రస్తుత విద్యా సంవత్సరంలో వివిధ పేరు పొందిన కంపెనీలలో క్యాంపస్ ప్లేస్మెంట్లో సెలెక్ట్ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులు ఉద్యోగ రంగాలలో ఉన్నతంగా రాణించాలని ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 2022-23 విద్యా సంవత్సరంలో 200 మంది విద్యార్థినులు వివిధ సంస్థలలో ప్లేస్మెంట్ పొందినట్లు ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఆర్ ఉష వెల్లడించారు. కాగ్నిజెంట్ 123, హెక్సావేర్ 19, ఎక్సెంచర్ -16, జోహో-3, టి సి ఎస్ డిజిటల్ -6, నింజా-4 డెల్టా బయో ఫార్మా -16, ఎక్సెల్ రా -13 ఉద్యోగాలు సాధించారు వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్ పొందిన విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జమున దువ్వూరు, రిజిస్ట్రార్ ఆచార్య డి.ఎం. మమత అభినందించారు. ఈ కార్యక్రమంలో మెంబర్ డాక్టర్ పి. భార్గవి, బి. మాధవి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జనసేన అజెండా

ప్రజాశక్తి-గూడూరు రూరల్: రైతుల సంక్షేమమే జనసేన పార్టీ ప్రధాన అజెండా అని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. శుక్రవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కార్యకులు గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి రైతుల వద్దకు వెళ్లి జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ రైతు ఆనందంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. మద్దతు ధర లేక, ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం సకాలంలో ఆదుకోకపోవడంతో రైతులకు కన్నీళ్లు తప్పడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు తప్ప రైతులకు ప్రయోజనం చేకూరే ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు రాంబాబు, సాయికిరణ్, ఓంకార్, సాయి పాల్గొన్నారు.

26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-బివిన్‌కండ్రిగ: ఈనెల 26వ తేదీన వాడవాడలో సీపీఐ జెండా ఎగురవేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి పిలుపునిచ్చారు. శుక్రవారం బి.ఎన్.కండ్రిగలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవాడికే భూమి అనే నినాదంపై ఆవిర్భవించిన సీపీఐ పార్టీ కార్మికులు, కర్షకులు, కూలీల హక్కుల కోసం పనిచేసే ఎర్రజెండా స్ఫూర్తినిచ్చిందన్నారు. అలాగే పెత్తందారుల చేతుల్లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వం శ్రద్ధ చేయాలని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, దళిత వాడలకు శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరూ సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటియుసి కార్యదర్శి చిన్నరాజు, మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, సీపీఐ నాయకులు భాస్కర్, రమణమ్మ, శీను చంద్రమ్మ, కష్టయ్య పాల్గొన్నారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: మనుబోలు మండలం లోని కట్టువపల్లి గ్రామం వద్ద పొలాల్లోకి ఆర్టీసీ బస్సు దూసుకెళ్లడంతో డ్రైవర్ సమయస్ఫూర్తితో ప్రమాదం తప్పింది. ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.



కొలనుకుదురు నుంచి గూడూరుకి వస్తున్న బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాలను దూసుకెళ్లింది. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఎర్రచందనం పరిరక్షణకు పూర్తిస్థాయి కార్యాచరణ

నూతన టెక్నాలజీ సాయంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట
స్మగ్లింగ్‌పై సమాచారం ఇవ్వడానికి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
వార్షిక సమావేశంలో టాస్క్‌ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎర్రచందనం శేషాచలం అటవీ ప్రాంతంలో ఉండే అరుదైన జాతి సంపదగా గుర్తించబడిందని, ఇటువంటి జాతి సంపదను దశాబ్దాల కాలం నుండి అక్రమంగా దోచుకుపోతున్నారని, ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక కార్యదళాన్ని 2015లో స్థాపించిందని టాస్క్‌ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి తెలిపారు. శుక్రవారం తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం వద్దగల టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఇయర్ రౌండప్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చక్రవర్తి గతేడాది, ఈ ఏడాదిలో ఎర్రచందనం పరిరక్షణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకలాపాలను నివేదించారు. శేషాచలం అటవీ ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో జీరో ప్లస్ టు ఆపరేషన్ ప్రారంభించామన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా అడవిలోనే టాస్క్ ఫోర్స్ సిబ్బంది బస చేసి క్యాంపు నుండి 200 మీటర్లు అంతకుమించి సరిహద్దు ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారన్నారు. ఈ విధంగా 2021లో ఈ ఆపరేషన్ ద్వారా ఆరుగురు స్మగ్లర్లు, 2022లో 18 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. 2021లో 1,111, 2022లో 1396 కూంబింగ్ ఆపరే షన్లను టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు.

అంతర్రాష్ట్ర అధికారులతో సమన్వయం....

ఎర్రచందనం పరిరక్షణకు తమిళనాడు, కర్ణాటక అధికారులతో ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, టాస్క్ ఫోర్సు ప్రధాన అధికారులతో ఇప్పటివరకు మూడు సమావేశాలు నిర్వహించి స్మగ్లింగ్ అడ్డుకట్టకు ఏకాభిప్రాయ నిర్ణయాలను తీసుకున్నామన్నారు.

అక్రమ రవాణాలో కేసులు, స్వాధీనాలు....

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ 2021వ సంవత్సరంలో 16 కేసులు రిజిస్టర్ చేసి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 360 మంది స్మగ్లర్లను అరెస్టు చేసి 1903 ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకుని 52 వాహనాలను సీజ్ చేశామన్నారు. అలానే 2022 డిసెంబర్ 23 నాటికి 180 కేసులను రిజిస్టర్ చేసి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 281 మందిని అరెస్టు చేసి 2268 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని 50 వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు.

అక్రమ రవాణా కట్టడికి.....

శేషచలం అటవీ ప్రాంతం నుండి ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిలువరించడానికి సాటిలైట్ ఫోన్లు, సీసీ కెమెరాలు వినియోగిస్తూ స్మగ్లర్లను కట్టడి చేయడానికి ప్రత్యేక కార్యచరణను రూపొందించామన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా కట్టడికి ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని, 6300299459కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

నిరుపేదల ఆర్థికాభివృద్ధికి విద్యే ఆయుధం

సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాశక్తి-కేవీబీపురం: సమాజంలో అణగారిన వర్గాల సామాజిక ఆర్థిక అభివృద్ధికి విద్య ఒక్కటే ఆయుధమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం కేవీబీపురం మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదగాలంటే ఉన్నత విద్యను అభ్యసించాలని.. విద్యార్థులు బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ విద్య అందేలా ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకొచ్చారని.. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. మండలంలోని 575 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మునిలక్ష్మీ, నందకుమార్, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కష్ణయ్య, జడ్పీటీసీ మూర్తి, మునెమ్మ, ఏపీ మోడల్ స్కూల్ ఛైర్మన్ హరిబాబు, సర్పంచుల సంఘ అధ్యక్షుడు రాము, ఎంఈవో లక్ష్మీపతి, ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంతో దిగుబడులు సాధ్యం



ప్రజాశక్తి-పిచ్చాటూరు: తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పిచ్చాటూరు మండలంలోని అప్పంబట్టు గ్రామంలో వ్యవసాయంలో డ్రోన్‌లు ఉపయోగించి పురుగుల మందు పిచికారీ చేయడంపై రైతులకు శుక్రవారం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు, ఉప సంచాలకులు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతికతతో రైతులకు శ్రమ తగ్గి ఆదాయం సాధ్యమవుతుందని.. కూలీల కొరత ప్రధాన సమస్యగా ఉన్న ప్రస్తుత కాలంలో రైతులు తప్పనిసరిగా వ్యవసాయ యాంత్రీకరణ వైపుగా ఆలోచించి ముందుకు సాగాలని తెలిపారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించి భారతీయ వ్యవసాయ పరశోధనా మండలి, న్యూ ఢిల్లీ వారు వ్యవసాయ డ్రోన్‌ల వినియోగాన్ని రైతులకు చేరవేయడానికి రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో రైతు పొలాల్లో డ్రోన్ వినియోగించి ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 30 ఎకరాల వేరుశనగ పంటలో డ్రోన్ వినియోగించి పురుగుమందు పిచికారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్‌రెడ్డి, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి సరళ, మండల వ్యవసాయాధికారి సంజీవరెడ్డి, శాస్త్రవేత్త రామ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ట్యాబుల కథేందో చెప్పు జగన్ మావయ్యా



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఎనిమిదో తరగతి పిల్లలకిచ్చిన బైజూస్ ట్యాబుల కథేందో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు తెలియజేయాలని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయవర్గానికి సమాంతరంగా ఆన్‌లైన్‌లో పాఠాలు బోధించే 'బైజూస్' అనే ఒక వ్యవస్థను తీసుకురావడం రాష్ట్ర 'విద్యారంగాన్ని' నిర్వీర్యం చేయడమేనని మండిపడ్డారు. ట్యాబుల కొనుగోళ్ళలో పారదర్శకత లోపించి, ముప్పై, నలభై శాతం వ్యత్యాసంతో ఎక్కువ ధర పెట్టి కొనుగోలు చేయడం ద్వారా సుమారు రెండు వందల కోట్లు ప్రజాధనం దుర్వినియోగం అయినట్లుందని ఉమేష్ అనుమానం వ్యక్తం చేశారు. 9,10,11,12 తరగతుల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేస్తానని చెప్పి వాటి స్థానంలో ట్యాబ్‌లను, అదికూడా ఎనిమిదవ తరగతి విద్యార్థులకు మాత్రమే పంపిణీ చేస్తూ జగన్మోహన్ రెడ్డి తనను నమ్ముకున్న అక్క చెల్లెమ్మలకు మోసం చేశాడని ఉమేష్ ఆరోపించారు. సిమ్ కార్డులో డేటా వేసుకొని ఇతర ఆన్‌లైన్ అవసరాలకు విద్యార్థులు ఉపయోగించే వీలులేని విధంగా, వైఫై సదుపాయం ఉన్నచోట మాత్రమే పనిచేసే, 'సిమ్' ఆప్షన్ లేని ట్యాబ్‌లను పంపిణీ చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ తెలివితేటలను చూసి విద్యావేత్తలు నివ్వెరపోతున్నారని ఉమేష్ ఎద్దేవా చేశారు.

విద్యార్థినులు క్రీడల్లో ఉన్నతంగా రాణించాలి

పాలకమండలి సభ్యులు ఆచార్య మాధవి



ప్రజాశక్తి - క్యాంపస్ : చెన్నైలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలలో నిర్వహించే దక్షిణాది రాష్ట్రాల అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ టోర్నమెంట్లు ఎస్వీయూ తరపున ఆడే మహిళా క్రీడాకారులు క్రీడల్లో ఉన్నతంగా రాణించి విజయం సాధించాలని ఎస్వీయూ పాలకమండలి సభ్యురాలు ఆచార్య జి.మాధవి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విభాగం ఆధ్వర్యంలో విభాగ అధ్యక్షులు ఆచార్యం శివశంకర్ రెడ్డి అధ్యక్షతన దక్షిణాది రాష్ట్రాల అంతర విశ్వవిద్యాలయాల హాకీ క్రీడా పోటీలకు ఎస్వీయూ తరపున మహిళల జట్టును ఎంపిక చేశారు. మొత్తం 16 మంది సభ్యులను ఎంపిక చేశారు. క్రీడాకారులకు హాకీకి సంబంధించిన పరికరాలను అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ పాలకమండలి సభ్యురాలు ఆచార్య జి.మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో కూడా దేశవ్యాప్తంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థినులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక, శారీరక పెరుగుదలతో పాటు మనో ధైర్యం, నిబ్బరం అలవడుతాయన్నారు. విద్యార్థులు దక్షిణాది రాష్ట్రాల అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ టోర్నమెంట్లో అద్భుతంగా రాణించి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ మహిళ హాకీ జట్టుకు కోచ్‌గా శాలిని, మేనేజర్‌గా జోగి ప్రసాద్ వెళుతున్నారని ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శివ శంకర్ రెడ్డి వెల్లడించారు.

కామరాజు నగర్‌వాసులకు న్యాయం చేయండి



ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : పట్టణంలోని స్థానిక గేటు పుత్తూరు కామరాజు నగర్‌వాసులకు న్యాయం చేయాలని చెన్నై సదరన్ రైల్వే అధికారులు తిరుపతి కలెక్టర్‌కి, ఎస్పీ, పుత్తూరు కమిషనర్‌కి, అదేవిధంగా ఎమ్మార్వోకి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. మంత్రి ఆర్కే రోజా వెంటనే స్పందించి గేటు పుత్తూరులోని తమ నాయకులను, వారి వెంట మున్సిపల్ కమిషనర్ ద్వారా కలెక్టర్‌కి గేట్ పుత్తూరులోని కామరాజ్ నగర్‌లో నివసిస్తున్న నిర్వా సితుల పరిస్థితిని విన్నవించి, తద్వారా రైల్వే డీఆర్ఎంతో ఫోన్లో సంభాషించి, వారి విషయమై సమగ్ర సర్వే నిర్వహించి దీనిపై తగు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పించేంతవరకు కొంత గడువు ఇవ్వాలని కోరారు. స్పందించిన డిఆర్ఎం మంత్రి ఆర్కే రోజాతో, తిరుపతి డిస్ట్రిక్ట్ కలెక్టర్‌తో మాట్లాడి తగిన సమయాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఇంతటి విపత్కరమైన పరిస్థితుల్లో తక్షణమే స్పందించి, తమను ఆదుకున్నందుకు మంత్రి ఆర్కే రోజాకి గేటు పుత్తూరులోని కామరాజనగర్ నివాసస్తులు ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ కమిషనర్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీఎం.మాహీన్, వైస్ ఛైర్మన్ శంకర్, వైసిపి నాయకులు ఉమామహేశ్వర్, వార్డ్ కౌన్సిలర్ ప్రవీణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు పెరటికోళ్ల పంపిణీ

ప్రజాశక్తి-ఓజిలి : వైయస్సార్ వెలుగు పథకం ద్వారా పొదుపు మహిళలకు పెరటి కోళ్లను ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి ఎంపీడీవో వి. రజనీకాంత్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సూచన మేరకు ఓజిలి మండలంలో 50 యూనిట్ల పెరటి కోళ్ల పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క యూనిట్ 11 కోళ్లు చొప్పున 3150 రూపాయలు చొప్పున ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ మురళి, ఏపీఎం నిర్మలమ్మ, సీ.సీలు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: దొరవారిసత్రంలోని వెలుగు కార్యాలయం ఆవరణలో శుక్రవారం మహిళా సంఘ సభ్యులకు పెరటికోళ్ల యూనిట్లను ఎంపీడీవో సింగయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపు సభ్యులందరూ పెరటికోళ్ల పెంపకంతో ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. ఏపీఎం పద్మావతి, సర్పంచ్ ప్రసాద్‌నాయుడు, సీసీలు నారాయణ, చంద్ర, ఉష, పోలమ్మ, వీఏవోలు రమణమ్మ, దయామణి, లావణ్య, నిరోషా, సభ్యులు పాల్గొన్నారు.

పాస్టర్లకు దుప్పట్ల పంపిణీ



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని క్రీస్తు సంఘంలో క్రిస్మస్ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ సహకారంతో సపోర్ట్ సంస్థ డైరెక్టర్ జోసఫ్ రాజు, క్రీస్తుసంఘం సురేష్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని పాస్టర్లకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోసఫ్‌రాజు మాట్లాడుతూ ఈఎంసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంచి మనసుతో రాష్ట్రం మొత్తం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు దేవకుమార్, జోసఫ్, మెరీనా, పీడబ్ల్యూసీఆర్‌పీఏ ప్రెసిడెంట్ జాన్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణం పరిశీలన



ప్రజాశక్తి- పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని రామకృష్ణాపురం సచివాలయం పరిధిలో ఉన్న సిరుగు రాజుపాలెం గ్రామ పంచాయతీలో హరిజన వాడ గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టిన ప్రోగ్రాంలో మినిస్టర్ ఆర్కే రోజా డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. దాని పూర్తి చేసి 20 రోజులు అయింది. శుక్రవారం క్వాలిటీ కంట్రోల్ డిస్ట్రిక్ట్ డీఈ నరేంద్ర, ఏఈ అజయ్ చరణ్, పుత్తూరు ఏఈ తరుణ్, వడమాల పేట రామ్ మోహన్, డ్రైనేజీ నిర్మాణాన్ని పరిశీలించారు. సర్పంచ్ మురళి యాదవ్, పంచాయతీ కార్యదర్శి హరిత పాల్గొన్నారు.



చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పరామర్శిస్తున్న వైఎస్ విజయమ్మ

2023 టీటీడీ 6షీట్ల క్యాలెండర్ విడుదల

ప్రజాశక్తి- తిరుమల: 2023 సంవత్సరానికి సంబంధించి టీటీడీ ముద్రించిన 6 షీట్ల క్యాలెండర్‌ను టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి శుక్ర వారం విడుదల చేశారు. చెన్నై, బెంగుళూరు, హైదరా బాద్, ఢిల్లీ తదితర నగరాల్లోని టీటీడీ సమాచార కేంద్రాల్లో రెండు రోజుల్లో విక్రయాలకు అందుబాటులో ఉంచుతారు. తిరు మలలోని ఛైర్మన్ క్యాంప్ ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమంలో జేఈవో సదా భార్గవి, పీఆర్వో రవి, ప్రెస్ ప్రత్యేకాధికారి రామరాజు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE, TIRUPATI
O.S.NO. 22/2022

T. Manjula ... Plaintiff

Vs

M. Kumara Shanmugam and others ... Defendants

SUMMONS TO THE DEFENDANTS NO. 2 AND 3

D2: M. Sathyamurthy S/o. Late V. Munaswamy
D3: M. Jyothi Priya D/o Late V. Munaswamy
The Defendants 2 and 3 are residing at D.No. 15-141/1, Panchali Nagar, Renigunta, Tirupati District.

Where as the plaintiff filed suit against you and case is posted to 03.01.2023 for your appearance and you 2 and 3 shall appear on 03.01.2023 before the Honorable Court on 03.01.2023 at 10.30 A.M. if you fail to do so the case will be decided in your absence.

Y. BHASKAR
K. AJAY BABU
Advocates for Plaintiff.

శ్రీకాళహస్తికి ఆధ్యాత్మిక శోభ తెస్తాం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తికి ఆధ్యాత్మిక శోభను తెస్తామని ఆలయ పాలకమండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఆలయం ఆధ్వర్యంలో పట్టణ శివారులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నంది, భక్తకన్నప్ప సర్కిల్స్ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. శ్రీకాళహస్తి పట్టణంలోకి వచ్చే ముఖద్వారాలను ఆధ్యాత్మిక శోభతో భక్తులకు ముఖ సూచికగా, ఆకర్షణంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. విజయవాడ, నెల్లూరు వైపు నుంచి శ్రీకాళహస్తికొచ్చే మార్గంలో బసవయ్యపాలెం చెక్‌పోస్టు సమీపంలోని కూడలి వద్ద నంది సర్కిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ రూ.19 లక్షలతో సర్కిల్ ఏర్పాటు చేసి ఆకర్షణంగా నందిని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మార్గంలో వచ్చే ప్రయాణికులు నందిని చూడగానే శ్రీకాళహస్తికి వచ్చామన్న భావనతో ఆధ్యాత్మిక ఆనందంతో మురిసే విధంగా ఈ సర్కిల్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్ కూడలి భక్తకన్నప్ప శివయ్యకు కన్ను అర్పించే విగ్రహాలను ఏర్పాటు చేసి సుందర శోభితంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆ మేరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.



టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకివ్వాలి: బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పూర్తయిన టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని టిడిపి ఇన్‌చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సుధీర్ రెడ్డి శుక్రవారం 14వ వార్డులో పర్యటించారు. ఆ వార్డు నాయకులతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని హామీ ఇచ్చారు. పూర్తయిన టిడ్కో లబ్ధిదారులకు సకాలంలో అందించకపోవడం కారణంగా చాలామంది పేదలు అద్దెలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని వాపోయారు. వెంటనే ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గాలి చలపతి నాయుడు, విజయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: పట్టణంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. బజార్ వీధుల్లో, అలాగే పలు వీధుల్లో చిరు వ్యాపారస్తులను, స్థానికులను పరామర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేసిందేమీ లేదని తెలిపారు. రాష్ట్రం అప్పులతో ఉందని, అభివృద్ధి చెందాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ రావాలని కోరారు. ఆయనతోపాటు రేణిగుంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మైనార్టీ నాయకులు అఫ్రోజ్, నవాబ్, బుజ్జినాయుడు, నాయకులు పాల్గొన్నారు.



ధర్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : పుత్రశోకంతో తల్లడిల్లుతున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్, చంద్రగిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం పారుమంచాల గ్రామంలోని ధర్మారెడ్డి ఇంటికి చేరుకున్న చెవిరెడ్డి మృతుడు చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సరిగ్గా నెల రోజుల వ్యవధిలో పెళ్లి పీటలు ఎక్కాల్సిన కొడుకు ఆకస్మికంగా మృతి చెందటం జీర్ణించుకోలేకపోతున్న ఆ కుటుంబానికి దేవుడు అండగా ఉంటాడని, మనోధైర్యంతో ముందుకు సాగాలని ధైర్యం చెప్పారు. కొడుకు లేని లోటు తీర్చలేకున్నా ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. కన్నబిడ్డ మరణం తట్టుకోలేక కంట తడి పెట్టిన ధర్మారెడ్డితో పాటు ఆ కుటుంబ సభ్యులు అందరికీ చెవిరెడ్డి ధైర్యం చెప్పారు.

సంతలో వాహనదారులు సహకరించాలి

సిఐ విక్రమ్



ప్రజాశక్తి- బిఎన్‌కండ్రిగ: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వారాంతపు సంతలో ఆటోలు, మోటార్ బైకులు మొదలైన వాహనాలు ఎక్కడబడితే అక్కడ నిలిపివేస్తున్నారు. దీని వలన సంతకు వచ్చే కొనుగోలుదారులకు, క్రిస్మస్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేవారికి ట్రాఫిక్ వలన ఇబ్బందులు కలుగుతున్నాయి. బిఎన్‌కండ్రిగ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను తప్పకుండా పాటించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా దుకాణదారులు కూడా వారి వారి దుకాణాల ముం దు పార్కింగ్ స్థలాన్ని కూడా వారే కేటా యించాలని తెలిపారు. అలా లేని పక్షంలో రోడ్డుపైకి ఉన్న దుకాణాలను తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS AT HYDERABAD, TELANGANA
O.S.No. 2326 OF 2018
BETWEEN:
M/s Aurobindo Pharma Ltd, ...PLAINTIFF
AND
E.Ramya & OTHERS ...DEFENDANTS
TO
1. Soumya, Eradala,D/o Sudhakar Eradala, Aged about 25 years, R/o H.No.104/B, East Colony, Setti Palli (P.O), TIRUPATI, A.P 517506.
.... Defendant No.3

Whereas the Plaintiff Company filed the above suit against you for recovery of damages/money. The above suit is posted to 24-01-2023 for your appearance. You are hereby summoned to appear in person or through your pleader with your defense if any at 10.30.A.M on the above said date the Hon'ble Court, failing which the suit heard and determined exparte.
(BY ORDER OF THE HON'BLE COURT)

M/s R.CHAKRADHAR,
V.VIMALANAND,
Advocates,
6-1-295/1
Padmaraonagar,
Secunderabad-20